క్లుప్తంగా

అటవీపార్క్‌లో వన మహోత్సవం



మొక్కలు నాటుతున్న చైర్మన్లు

ఖమ్మంఅర్బన్: ఖమ్మం వెలుగుమట్ల అర్బన్ అటవీ పార్కులో సోమవారం వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఖమ్మం మార్కెట్, వీ.వీ.పాలెం సొసైటీ చైర్మన్లు యరగర్ల హన్మంతరావు, రావూరి సైదబాబు మొక్కలు నాటి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తుమ్మల యుగంధర్, కార్పొరేటర్ రావూరి కరుణ, అటవీశాఖ అధికారులు నాగేశ్వరరావు, వెంకన్న, జ్యోతి, నాయకులు సంక్రాంతి నాగేశ్వరరావు, నాగండ్ల దీపక్‌చౌదరి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖమ్మం సహకారనగర్: విద్యారంగం, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దశలవారీ పోరాటాల్లో భాగంగా ఆగస్టు 1న కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న భారీ ధర్నాను జయప్రదం చేయాలని యూఎస్‌పీసీ నాయకులు కోరారు. సోమవారం టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయంలో కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రభుత్వం కాలయాపన చేయకుండా అన్ని యాజమాన్యాల్లోని ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ రంజాన్, నాగేశ్వరరావు, వెంగళరావు, యాదగిరి, మన్సూర్, బన్సీలాల్, బుర్రి వెంకన్న, రాంబాబు, ఉద్దండ్, సురేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గుడిసెలు వేస్తుండగా అడ్డగింత



ఆందోళనకారులతో చర్చిస్తున్న ఆర్ఐ రవి

నేలకొండపల్లి: మండలంలోని కట్టుకొమ్ము తండా గ్రామంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో సోమవారం కొంత మంది గుడిసెలు ఏర్పాటు చేసుకుంటుండగా సమాచారం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో అధికారులకు వారికి వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి ఆందోళనకారులతో ఆర్ఐ అల్లం రవిలతో చర్చలు నిర్వహించారు. దీంతో తాత్కాలికంగా గుడిసెల ఏర్పాటును నిలిపివేయాలని సూచించటంతో ఆందోళనకారులు శాంతించారు.

నగరంలో సినిమాలు

తిరుమల	హరిహర వీరమల్లు
వినోద	హరిహర వీరమల్లు,
	ది ఫన్‌టాస్టిక్ ఫోర్
సాయిరాం	జూనియర్
ఆదిత్య	హరిహర వీరమల్లు, జూనియర్
శ్రీనివాస	హరిహర వీరమల్లు, సయార(హిందీ)

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	50	బచ్చలికూర	4
వంకాయ	26		20
బెండకాయ	20	పాలకూర	3
పచ్చిమిర్చి	80		20
కాకర	46	చుక్కకూర	3
బోడ కాకర	180		20
బీర	50	తోటకూర	4
దొండ	34		20
పొట్లకాయ	40	గోంగూర	4
చిక్కుడు	66		20
గోరుచిక్కుడు	46	మెంతికూర	3
క్యాబేజీ	24		20
క్యాలీఫ్లవర్	45	కొత్తిమీర	1
ఆలుగడ్డ	30		25
చామగడ్డ	30	పుదీన	1
క్యారెట్	50		20
క్యాప్సికం	0	-ఖమ్మం వ్యవసాయం	

16వ డివిజన్‌లో లింకులు లేని డ్రైయినేజీ..



18వ డివిజన్‌లో..



కుంటను తలపిస్తున్న ఖాళీస్థలం



రూ.లక్షలు పెట్టారు.. లింకులు మరిచారు..

నగరంలో డ్రైయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తం
- ఖాళీ స్థలాల్లో నిలుస్తున్న నీరు
- దోమలతో అవస్థలు పడుతున్న స్థానికులు
- పట్టించుకోని పాలకులు, అధికార యంత్రాంగం



డ్రైయినేజీలోకి చేరే దారిలేక రోడ్డుపై నిలిచిన మురుగు

ఖమ్మంమయూరిసెంటర్: నగరం అభివృద్ధి చెందుతుందని, అన్ని మౌలిక వసతులు ప్రజలకు కల్పిస్తున్నామని పాలకులు, అధికారులు చెబుతున్నప్పటికీ అవి మాటలుగానే మిగిలిపోతున్నాయి. నగరంలోని పలు కాలనీల్లో ఏళ్లుగా ఇళ్లు నిర్మించుకొని జీవనం సాగిస్తున్నా కనీస సదుపాయాలు కల్పించడం లేదు. అధికారులు, పాలకుల నిర్లక్ష్యంతో పలు ప్రాంతాల వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 16, 18 డివిజన్లలోని శ్రీరామనగర్ ప్రాంతాల్లో డ్రైయినేజీ వ్యవస్థ సక్రమంగా లేక కాలనీవాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అక్కడ డ్రైయినేజీలు నిర్మించక ముందు మురుగు, వరద నీరు నిల్వకుండా కొంత బయటకు పోయే పరిస్థితి ఉండేదని, సీసీ డ్రైయిన్లు నిర్మించిన తర్వాత బయటకు పోవాల్సిన నీరు ఇళ్ల చుట్టూ చేరుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు రోజులుగా కురిసిన వర్షాలకు డ్రైయినేజీ వ్యవస్థ సక్రమంగా లేక వరద నీరు ఖాళీ స్థలాల్లోకి చేరింది. దీంతో ఆ ప్రాంతంలోని ఖాళీ స్థలాలు కుంటలను తలపిస్తున్నాయి.

లింకులు లేకుండా..

నగరంలోని బోనకల్ రోడ్డులోని శ్రీరామనగర్ ప్రాంతాల్లో నాలుగైదేళ్లల్లో భారీ సంఖ్యలో ఇళ్ల నిర్మాణాలు జరిగి, ఇక్కడ నివాసం ఉండే వారి సంఖ్య భారీగా పెరిగింది. ఈ ప్రాంత వాసులకు సౌకర్యాలు కల్పించేందుకు సీసీ రోడ్లుగా ఆధునీకరించి, డ్రైయినేజీలను నిర్మించారు. అయితే పూర్తి స్థాయిలో సీసీ రోడ్లు, డ్రైయినేజీలను నిర్మించకుండా కొద్దికొద్దిగా నిర్మించి డ్రైయినేజీలకు లింకులు కలపకుండా వదిలేశారు. దీంతో వీధుల్లోని నీరు బయటకు వచ్చే పరిస్థితి లేదు. ఏళ్లు గడుస్తున్నా వాటిని పట్టించుకోవడం లేదు. నగరంలోని అనేక ప్రాంతాల్లో కొత్తగా సీసీ డ్రైయిన్లు నిర్మిస్తున్నా ఈ ప్రాంతం మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. కనీసం ఈ ప్రాంతం వైపు అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేల రూపాయలు పన్నులు చెల్లించినా తమను వర్షాకాలం వస్తే మురుగునీటిలోనే జీవనం సాగించాలన్న చందంగా వదిలేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సమస్యలపై నిరంతర పోరాటాలు



మాట్లాడుతున్న సురేష్

ఖమ్మంఅర్బన్: ప్రజా సమస్యలపై నిరంతరంగా పోరాటాలు చేస్తామని, గ్రామస్థాయిలో పార్టీ వ్యవస్థను బలోపేతం చేసి, యువతను ఉద్యమంలో చురుకుగా భాగస్వామ్యం చేయడం ప్రధాన లక్ష్యమని సీపీఐ ఖమ్మం జిల్లా నూతన కార్యదర్శి దండి సురేష్ అన్నారు. సోమవారం ఖమ్మం నగరంలోని పార్టీ కొత్తగూడెం కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కార్యదర్శిగా, జమ్ముల జితేందర్ రెడ్డి సహాయ కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా పార్టీ నాయకులు ఘనంగా సత్కరించాయి. అనంతరం వారు మాట్లాడుతూ.. పాలకులు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై బహుముఖ పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రావుల హనుమంతరావు, బీజీ క్లైమెంట్, మేకల శ్రీనివాసరావు, ఏనుగు గాంధీ, వరద నర్సింహారావు, లక్ష్మీనారాయణ, ఎండి.జాకీర్, మాల కొండయ్య, నాగేశ్వరరావు, ఎస్‌కె.యాకూబ్, బొమ్మిచెట్టి ప్రభాకర్, అప్పారావు, షేక్ మీరా, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, వెంకన్న, రవి, వాగదాని వలరాజు, బుడిగె పాల్, తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' పథకాన్ని రక్షించుకోవాలి

ఖమ్మంరూరల్: ఉపాధిహామి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నీరుగార్చడానికి కుట్ర చేస్తోందని ఈ పథకాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని తెల్దారుపల్లిలో జరిగిన సంఘం మండల మహాసభలో ఆయన మాట్లాడుతూ... కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఉపాధిహామీ చట్టానికి తూట్లు పొడుస్తూ ప్రతీ బడ్జెట్‌లో కోత విధిస్తూ పేద ప్రజలకు పని లేకుండా చేసేందుకు కుట్రలు చేస్తోందన్నారు. దేశవ్యాప్తంగా ఉపాధి హామీ పథకం లేకుండా కేంద్ర ప్రభుత్వం కుయుక్తులు పన్నుతోందని ఇప్పటికే పశ్చిమబెంగాల్‌లో పథకాన్ని తీసేశారన్నారు. ఈ మహాసభలో నాయకులు పి.సంగయ్య, సుదర్శన్‌రెడ్డి, నంద్ర ప్రసాద్, నాగేశ్వరరావు, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, ఉపేందర్, ఎన్.కృష్ణ, రాజశేఖర్, పి.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

విషజ్వరాలు రాకుండా చర్యలు చేపట్టాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తిరుమలాయపాలెం: గ్రామాల్లో విషజ్వరాలు, డెంగీ కేసులు పెరగకుండా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపర్చాలని, దోమల వ్యాప్తిని అరికట్టాలన్నారు. ఎరువుల ఇబ్బంది లేకుండా సొసైటీ కేంద్రాల ద్వారా అందించాలన్నారు. ప్రైవేట్ వ్యాపారుల బ్లాక్ మార్కెట్‌ని అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, నాయకులు ఉప్పలయ్య, గొర్రెపాటి వీరస్వామి, పోలిపొంగు నాగయ్య, పేరం వెంకటేశ్వర్లు, పెంటయ్య, షబ్బీర్, మల్సూర్, రమేష్, ఉపేందర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ లైట్ల ఏర్పాటుకు సర్వే

ఖమ్మంరూరల్: ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 32 వార్డుల్లో విద్యుత్ లైట్ల ఏర్పాటుకు ఈఎస్ఎల్ సంస్థ సోమవారం సర్వే ప్రారంభించింది. మున్సిపల్ పరిధిలో మొత్తం 16వేలు విద్యుత్ స్తంభాలకు విద్యుత్ లైట్లు ఏర్పాటుకు ఈసర్వే నిర్వహించనున్నారు. ఏడాదికి మున్సిపల్ నిధుల నుంచి కొంత మొత్తం సంస్థకు చెల్లిస్తే ఏడాది పాటు లైట్లు ఏర్పాటు చేసి మెయింటెనెన్స్ మొత్తం చేయనుంది. విద్యుత్‌శాఖ సిబ్బందితో కలిసి సంస్థ సిబ్బంది సర్వే చేయనున్నారు.

ర్యాలీని జయప్రదం చేయండి

నేలకొండపల్లి: నేడు(మంగళవారం) బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు జిల్లా పర్యటన సందర్భంగా చేపట్టిన ర్యాలీని జయప్రదం చేయాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్ గౌడ్ కోరారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నాయకన్‌గూడెం వద్ద నుంచి ఖమ్మం పట్టణంలో కాల్వ ఒడ్డు నుంచి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం సప్తపది ఫంక్షన్ హాలులో నిర్వహించే సమావేశంలో బూత్ అధ్యక్షులు తప్పకుండా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, సూరేపల్లి జ్ఞానరత్నం, గోవిందరావు, కల్యాణం నాగేశ్వరరావు, కొండా హర్ష తదితరులు పాల్గొన్నారు.

పాతర్లపాడులో జ్వర సర్వే..



నిల్వ నీటిని పరిశీలిస్తున్న సిబ్బంది

తిరుమలాయపాలెం: మండలంలో జ్వరాల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో మండలంలోని పాతర్లపాడు గ్రామంలో సోమవారం వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి జ్వర బాధితుల వివరాలు నమోదు చేశారు. ఈ సందర్భంగా మురుగునీటిలో ఆయిల్ బాల్స్ వేశారు. అదేవిధంగా గ్రామస్తులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం సీత ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

మోతాదుకు మించి ఎరువులు వాడొద్దు..



పత్తి పంటను పరిశీలిస్తున్న ఏఓ

రఘునాథపాలెం: యూరియాను అధిక మోతాదులో వినియోగిస్తే మొక్కలు త్వరగా చీడపీడల బారినపడే అవకాశం ఉందని, మోతాదుకు మించి నత్రజని ఎరువుల వినియోగాన్ని నివారించాలని ఏఓ కర్నాటి ఉమామహేశ్వరరెడ్డి అన్నారు. మండల పరిధిలోని చింతగుర్తి తదితర గ్రామాల్లో పత్తి పంటలను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. కలుపు నివారణకు వరుసల మధ్యలో చార్జింగ్ పంపు ద్వారా గ్లైఫోసేట్ తరహాలో గ్లుఫసినేట్ అమ్మోనియా కలుపు మందును, ఎకరాకు ఒక లీటరు చొప్పున వినియోగించవచ్చని సూచించారు. రసం పీల్చే పురుగుల నివారణకు ఎకరాకు 250 గ్రాముల ఎసిటామిప్రైడ్ మందు వాడాలని సూచించారు.

నేడు 'రైతునేస్తం'..

వానాకాలం పంటల యాజమాన్యం, పురుగులు, తెగుళ్ల నివారణ తదితర అంశాలపై రైతులకు శాస్త్రీయ అవగాహన కల్పించేందుకు రైతునేస్తం కార్యక్రమం మంగళవారం ఉదయం 10 గంటలకు మండలంలోని వీవీ పాలెం, రాంక్యాతండా, రఘునాథపాలెం రైతువేదికల్లో నిర్వహిస్తున్నట్లు ఏఓ ఉమామహేశ్వర్‌రెడ్డి తెలిపారు.

ఎరువుల కృత్రిమ కొరత సృష్టించొద్దు..



సొసైటీలో రైతులతో మాట్లాడుతున్న ఏవో

నేలకొండపల్లి: ఎరువులను కృత్రిమ కొరత సృష్టిస్తే సహించేది లేదని నేలకొండపల్లి ఏఓ ఎం.రాధ హెచ్చరించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణాలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి ఎరువుల సరఫరాపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. రికార్డుల ప్రకారం స్టాక్ ఉందా లేదా అని గోడౌన్లకు వెళ్లి పరిశీలించారు. రికార్డుల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సంతోష్, ఏఈవో అరవింద్, సొసైటీ సీఈవో ఖమ్మం వెంకటేశ్వర్లు, కనపర్తి నాగేందర్, డీలర్ గెల్లా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రమాణస్వీకారం

నేలకొండపల్లి: స్థానిక శ్రీ భీమేశ్వరస్వామి దేవాలయం పాలకవర్గం మంగళవారం ప్రమాణస్వీకారం చేయనుందని ఆలయ ఈఓ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చైర్మన్‌గా ఐతనబోయిన శ్రీనివాసరావు, సభ్యులుగా మామిడి సురేందర్, శ్యామిలేటి శ్రీను, వల్లెపు నాగయ్య, పగిడికత్తుల యామిని, దేశబోయిన రామకృష్ణ, జంగం వెంకటేశ్వర్లులను నియమించగా వీరు ఆలయ ప్రాంగణంలో ప్రమాణస్వీకారం చేయనున్నట్లు తెలిపారు.

పేదలకు వరంలా సీఎంఆర్‌ఎఫ్..

ఖమ్మంమయూరిసెంటర్: పేదలకు సీఎంఆర్‌ఎఫ్ ఓ వరంలా ఉందని, ప్రభుత్వం దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికీ ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుస్తుందని మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫార్సులతో మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సోమవారం 51, 52, 58 డివిజన్లలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి మేయర్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమ జోహరా, నాయకులు శెట్టి రంగారావు, సోమిరెడ్డి ఉపేందర్‌రెడ్డి, బీరెడ్డి రమేష్, శ్రీనివాసరావు, ఎస్.శంకరయ్య, బేబి, బత్తుల శ్రీను, చెరుకూరి ఉష, గద్దం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం 46వ డివిజన్ పరిధిలోని జూబ్లీపుర, సారథినగర్‌లలో సోమవారం డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ఆధ్వర్యంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నగర ఓబీసీ అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మంమయూరిసెంటర్: చెక్కులు పంపిణీ చేస్తున్న మేయర్ నీరజ



ఖమ్మంమామిళ్లగూడెం: చెక్కు అందజేస్తున్న కార్పొరేటర్ వైష్ణవి ప్రసన్న కృష్ణ

కేఎంసీ సమాచారం..

ఫీవర్ సర్వే, డ్రైడే కార్యక్రమాలపై సమీక్ష



అధికారులతో సమీక్షిస్తున్న ఏఎంసీ అనిల్‌కుమార్

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలో ఫీవర్ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతీ ఇంటికి సిబ్బంది వెళ్లి జ్వరం కేసులను గుర్తించాలని అసిస్టెంట్ కమిషనర్ జె.అనిల్ కుమార్ అధికారులకు సూచనలు చేశారు. ఈ మేరకు సోమవారం కేఎంసీలో ఫీవర్ సర్వే, డ్రైడే కార్యక్రమాల నిర్వహణపై అధికారులతో సమీక్షించారు. సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు దోమలు పుట్టకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.

పారిశుద్ధ్య పనులపై..

నగరంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులపై అసిస్టెంట్ కమిషనర్ వార్డు ఆఫీసర్లతో సమీక్షించారు. ప్రతీ డివిజన్‌ను వార్డు ఆఫీసర్లు సందర్శించాలని, అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల్లో వెంటనే శానిటేషన్ పనులు చేయించాలన్నారు. ఇంటింటి చెత్త సేకరణ పర్యవేక్షించాలన్నారు. రోడ్ల వెంట చెత్త వేయకుండా చూడాలని, పనిచేస్తున్న కార్మికుల లెక్కను ప్రతీ రోజు చూడాలన్నారు. ట్రేడ్‌లైసెన్సులు లేని దుకాణాలను తనిఖీ చేసి లైసెన్స్ తీసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు.

ప్రజావాణిలో వినతుల స్వీకరణ..

ప్రజావాణిలో వచ్చే సమస్యలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని మేయర్ పునుకొల్లు నీరజ అధికారులను ఆదేశించారు. సోమవారం డిప్యూటీ మేయర్ ఫాతిమ జోహరతో కలిసి గ్రీవెన్స్‌లో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వినతిపత్రాలను అధికారులకు అందజేసి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.

ఇజ్రాయిల్ దాడులతో శాంతికి భంగం

ఖమ్మం మామిళ్లగూడెం: గాజాలో ఇజ్రాయిల్ దాడులకు పూనుకోవడం ప్రపంచం శాంతికి భంగం కలిగించడమేనని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు వి.వెంకటేష్, ఇటికల రామకృష్ణ, ప్రవీణ్, మస్తాన్ విమర్శించారు. ఈ మేరకు సోమవారం సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ రామనరసయ్య విజ్ఞాన కేంద్రంలో వామపక్ష విద్యార్థి సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పాలస్తీనాకు మద్దతుగా ప్రత్యామ్నాయ పౌరసమాజం(సీసీఏ) ఆధ్వర్యంలో ఆగస్టులో నిర్వహించే కార్యక్రమానికి విద్యార్థి సంఘాలు మద్దతు ప్రకటించాయి. అనంతరం వారు మాట్లాడుతూ... గాజా ప్రజలు తీవ్ర ఆకలితో అలమటిస్తున్నా ఆహారం, వైద్య సరఫరాలు నిలిపివేయడం దుర్మార్గమన్నారు. ఈ సమావేశంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడు మాడుపల్లి లక్ష్మణ్, నాయకులు సుశాంత్, అజయ్, శ్రీనివాస్, మధు, నాగుల్ మీరా, శివ, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

కామేపల్లి: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన సోమవారం మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని గోవింద్రాలకు చెందిన భూక్యా నరేశ్ ఆటోలో బాసిత్‌నగర్ వైపు వెళ్తున్న క్రమంలో రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తున్న కర్నాటి వీరయ్యను వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో వీరయ్యకు తీవ్రగాయాలు కావడంతో స్థానికులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

పొలం పనులు చేస్తుండగా గుండెపోటు..

నేలకొండపల్లి: పొలం పనులు చేస్తుండగా గుండెపోటుతో రైతు మృతి చెందిన ఘటన మండలంలోని పైనంపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కుక్కల కోటయ్య(55) ఉదయం పొలం వద్ద పనిచేస్తుండగా కుప్పకూలిపోయాడు. గమనించిన స్థానికులు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

క్రికెట్‌పై గొడవ.. కత్తితో దాడి

ఖమ్మంరూరల్: మండలంలోని కోట నారాయణపురానికి చెందిన పీకల సతీష్‌పై అదే గ్రామానికి చెందిన బేవర వెంకటరమణ ఆదివారం కత్తితో దాడి చేశాడు. స్నేహితుడితో కలిసి ఖమ్మం నుంచి వెళ్తున్న సతీష్.. వెంకటరమణ ఇంటి వద్ద ఆగి ఉదయం జరిగిన క్రికెట్ మ్యాచ్‌పై చర్చిస్తున్నారు. ఈక్రమాన ఇరువురికి మధ్య మాటామాట పెరగడం, పాత కక్షలు ఉండడంతో వెంకటరమణ ఇంట్లో నుంచి కత్తి తీసుకొచ్చి సతీష్ పొట్టపై పొడవగా గాయమైంది. దీంతో ఆయనను ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు బాధితుడి ఫిర్యాదుతో సోమవారం కేసు నమోదు చేసినట్లు సీఐ ముష్క రాజు తెలిపారు.

భార్యపై భర్త దాడి

రఘునాథపాలెం: చెడు తిరుగుళ్లపై ప్రశ్నించిన భార్యపై భర్త దాడిచేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని వీ.వీ.పాలెంకు చెందిన బి.వెంకటేశ్వర్లు మద్యం సేవిస్తూ చెడు తిరుగుళ్లకు అలవాటు పడడంతో ఆయన భార్య బుజ్జి ప్రశ్నించింది. దీంతో ఆమెపై దాడి చేయగా బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని సీఐ ఉస్మాన్ షరీఫ్ తెలిపారు.

రైతన్నా.. జరపైలం



కొనాయిగూడెంలో ప్రమాదకరంగా ఉన్న మోటార్, స్టార్టర్



మోటార్ స్విచ్ వేస్తున్న రైతు

- అప్రమత్తంగా లేకపోతే కరెంట్‌తో ముప్పు
- ముందు జాగ్రత్తలతోనే మేలు

నేలకొండపల్లి: జోరువానలతో రైతులు సాగు పనుల్లో నిమగ్నమయ్యారు. అయితే, కాస్త ఏమరుపాటుగా ఉన్నా విద్యుత్ కారణంగా రైతులే కాదు మూగజీవాలకూ ముప్పుపొంచి ఉంటుంది. గాలివానకు స్తంభాలు కూలడం, తీగలు తెగిపడడం, కిందకు వాలితే ప్రమాదాలు చోటు చేసుకుంటాయి. అలాగే, వర్షానికి తడిసిన మోటార్లు, స్టార్టర్లను తాకినా ప్రమాదం పొంచి ఉన్నట్లే. ఈ నేపథ్యాన రైతులు సమస్య ఎదురైతే విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలే తప్ప సొంతంగా పనులు చేయొద్దని అధికారులు సూచిస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఫ్యూజ్‌లు మార్చడం, వదులుగా ఉన్నా, వేలాడుతున్న తీగలను సరిచేసే ప్రయత్నం చేయకుండా ఉద్యోగులకు సమాచారం ఇవ్వాలి. అలాగే, మోటార్లు, స్టార్టర్లు నాణ్యమైనవే ఎంచుకుని డబ్బాల్లో బిగించుకుంటే వర్షం వచ్చినా సమస్య ఎదురు కాదు. అలాగే, ఎవరైనా విద్యుత్ ప్రమాదం బారిన పడితే కర్ర సాయంతో పక్కకు జరిపి ప్రథమ చికిత్స అందించాలని సూచిస్తున్నారు. కాగా, విద్యుత్ సంబంధిత ప్రమాదాల బారిన ఎవరూ పడకుండా అవగాహన కల్పిస్తున్నామని నేలకొండపల్లి ఏఈ కె.రామారావు తెలిపారు.

ఇళ్లల్లోనూ..

ఇంటి ఆవరణలో దుస్తులను ఆరవేసేందుకు ప్లాస్టిక్ దండెం వాడాలే తప్ప జీఐ వైర్లు ఉపయోగిస్తే విద్యుత్ సంబంధిత ప్రమాదాలు జరిగే అవకాశముంది. ఉరుములు, మెరుపుల వేళ ఎలక్ట్రానిక్ పరికరాలకు సరఫరా నిలిపివేయాలి. తడి చేతులతో పరికరాలను తాకొద్దు. నాణ్యమైన విద్యుత్ సామగ్రితోనే వైరింగ్ చేయించుకోవాలి. సరఫరాలో అంతరాయం ఉంటే సంబంధిత సిబ్బందితోనే సమస్యను పరిష్కరించుకోవాలి కానీ సొంతంగా చేసి ప్రమాదాల బారినపడకూడదు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

జి. శ్రీనివాస్, ACM - 70754 60585 రమేష్, ACO-9059115968
ఖమ్మం ఎస్ ఉపేందర్ - 99591 24151 వైరా ఐ. రాందాస్ - 98898 8184
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 సత్తుపల్లి జి. బాబు - 79979 58225
టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

ఎన్. శేషయ్య - 99121 99148
జి. నర్సింహారెడ్డి - 97054 44181
ఎస్.కె. పాషా - 97054 44182
పి. నందకుమార్ - 90102 99957